WWW.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
2026
నూతన సంవత్సర శుభాకాంక్షలు

# కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత నాదే

## 2026లో మరిన్ని సంతోషాలు నిండాలి

### సర్పంచ్‌ల సన్మాన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### చేసింది చెప్పడంలో వెనుకబడ్డాం



2025 సంత్సరంలో తీపితో పాటు కొద్దిగా చేదు, వగరును రుచి చూశామని రాబోయే 2026 సంవత్సరంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలంతా సంతోషాన్నే చూడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో నూతనంగా గెలిచిన సర్పంచ్‌లు వార్డు మెంబర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు కాంగ్రెస్ రెబల్స్ గెలుపొందారని అన్నారు. తమకు సీట్లు దక్కలేదని కొంత మంది కాంగ్రెస్ నేతలే ఇద్దరు ముగ్గురు బరిలోకి దిగడంతో పంచాయతీ ఎన్నికల్లో కొన్ని సీట్లు కోల్పోయామని, పదేళ్లు ఈ రాష్ట్రాన్ని పరిపా లించిన బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం వేళ్లమీద లెక్కబెట్టేంతా సీట్లు మాత్రమే గెలిచారన్నారు. రాబోయే మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి ఫలితాలు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఖమ్మం, మహా

#### చేసింది చెప్పడంలో వెనుకబడ్డాం

గత 20 ఏళ్లలో లేని అభివృద్ధి ఈ రెండేళ్లలో జరిగిందని ప్రజాక్షేత్రంలో నిలిచేది మనమేనన్నారు. అయితే పార్టీలో ముఖ్యనాయకులుగా ఉన్న వారు ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు చెప్పడంలో వెనుకబడిపోయామనేది వాస్తవం అన్నారు. ఇకనైనా ప్రజా ప్రభుత్వం గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులు ప్రతి గడపకు తీసుకువెళ్లాల్సిన, చెప్పకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా సన్నబియ్యం ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం ఉన్న రాష్ట్రాల్లో కూడా పేదలకు ఇళ్లు కట్టుకునేందుకు కేవలం రూ. లక్ష మాత్రమే ఇస్తున్నారు. కానీ తెలంగాణలో పేదల ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ఇస్తున్నామన్నారు.



## నయా సాల్ నయా జోష్

కొత్త సంవత్సరానికి ఖమ్మం, భద్రాద్రి జిల్లాలు ఘనస్వాగతం పలికాయి. కొత్త ఆశలు.. సరికొత్త లక్ష్యాలతో న్యూఇయర్‌ను ధూంధాంగా ప్రజలు స్వాగతించాయి. మంత్రులు,ఎమ్మెల్యేలు, ప్రజా న్రతినిధులు, నేతలకు శుభాకంక్షలు వెల్లు వెత్తా యి. బుధవారం రాత్రి నుండే సంబురాల్లో ప్రజలు నిమగ్నమయ్యారు. ఆనందోత్సాహాల నడుమ నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. ఖమ్మం, కొత్తగూడెం, ఇల్లెందు, భద్రాచలం, సత్తుపల్లి, వైరా, మణుగూరు, చర్ల, దుమ్ముగూడెం తదితర ప్రాంతాల్లో వేడుకలు ధూంధాంగా సాగాయి. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో ప్రజలు, కార్యకర్తలు సంతోషం పంచుకున్నారు.

## తిరుమలలో భట్టి విక్రమార్క

కుటుంబంతో కలిసి వరాహ స్వామి దర్శనంతిరుమల, మహా తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం రాత్రి తిరుమల తిరుపతి దేవస్థానంలో వరాహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు, ఆరోగ్యం మరియు సమగ్ర అభివృద్ధి కలగాలని హృదయపూర్వకంగా ప్రార్థించారు.



## క్రీడల వేదికగా అశ్వారావుపేట



**అశ్వారావుపేట, మహా:** స్థానిక వ్యవసాయ కళాశాలలో ఆగ్రి స్పోర్ట్స్ మీట్-2026 నిర్వహించనున్నట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. జనవరి 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఈ క్రీడలు జరగనున్నాయి. ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ అంతరకళాశాల క్రీడలకు, విశ్వవిద్యాలయానికి చెందిన 13 కళాశాలల నుంచి మొత్తం 467 మంది విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ క్రీడలలో భాగంగా... క్రికెట్, వాలీబాల్, షటిల్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, కోకో వంటి క్రీడలతో పాటు అథ్లెటిక్స్ పోటీలు కూడా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, జట్టు భావన, క్రమశిక్షణ పెంపొందాలనే ఉద్దేశ్యంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపికైన కావ్యశ్రీ





**అశ్వారావుపేట,మహా:** అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల బి.ఎస్.సి. అగ్రికల్చర్ ఫైనల్ ఇయర్ విద్యార్థిని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ శ్రావణం కావ్యశ్రీ ప్రతిభకు గుర్తింపుగా, ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్-2026కు ఎంపికైంది. ఇటీవల విశ్వవిద్యాలయం మరియు రాష్ట్రస్థాయిల్లో నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో కావ్యశ్రీ ప్రతిభ ప్రదర్శించింది. గుజరాత్‌లోని హేమచంద్రాచార్య నార్త్ గుజరాత్ యూనివర్సిటీలో అక్టోబర్ 31 నుండి నవంబర్ 9 వరకు జరిగిన ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ లో గెలుపొందడంతో, ఆమెకు ఢిల్లీ లో జనవరి 26న జరిగే పరేడ్‌లో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేషన్ తరపున అసోసియేట్ డీన్ కావ్యశ్రీని అభినందించారు. క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలు, జాతీయ స్ఫూర్తితో సాధించిన ఈ విజయం, కళాశాల ప్రతిష్టను మరింత పెంచిందని అన్నారు. జనవరి 1 నుండి 31 వరకు ఢిల్లీలో జరిగే ఈ క్యాంప్ దేశవ్యాప్తంగా ఎంపికైన ప్రతిభావంతులైన విద్యార్థులకు శిక్షణ వేదికగా నిలవనుంది. ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకుని ఇతర విద్యార్థులు కూడా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజసేవ, దేశసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కావ్యశ్రీ విజయంలో పాత్ర వహించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి. స్రవంతి, డా. పి. ఝాన్సీ రాణి, అలాగే అధ్యాపకులు, బోధనేతర సిబ్బందిని కళాశాల వర్గాలు అభినందించాయి.

## యాసంగి సీజన్‌కు ఎరువుల కొరత లేదు



**పినపాక,మహా:** యాసంగి సీజన్‌కు ఎరువుల కొరత లేదని జిల్లా వ్యవసాయ సహాయ అధికారి తాతారావు తెలిపారు. బుధవారం పినపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం వద్ద సంఘం సిబ్బంది, రైతులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అలాగే రైతులు లైన్లో నుంచి ఉన్నప్పుడు ఎండ తగలకుండా టెంట్లు, తాగునీటి సౌకర్యం సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జూన్ నెల నుంచి ఇప్పటివరకు రైతులకు మొత్తం 38,098 మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేసినట్లు తెలిపారు.జిల్లాలో 31 సొసైటీ కేంద్రాలు, 10 అగ్రోస్ కేంద్రాలు, ఒక డీసీఎంఎస్, అలాగే 364 ప్రైవేట్ ఎరువుల దుకాణాలు కలిపి మొత్తం 406 కేంద్రాల ద్వారా ఎరువుల పంపిణీ జరుగుతున్నదని వివరించారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- ఏప్రిల్ నుంచి రెండో విడత మంజూరు
- ప్రజా ప్రభుత్వం మాట ఇస్తే తప్పదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**సత్తుపల్లి(కల్లూరు ),మహా:** "రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం.. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదవాడి సొంతింటి కలను ఈ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుంది" అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కల్లూరు మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. సుమారు రూ. 15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న నాలుగు ప్రధాన బీటీ రహదారి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా తీసుకెళ్తున్నామని వివరించారు. ఇప్పటికే తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని, లబ్ధిదారులు నిర్మించుకునే ఇంటి స్థాయిని బట్టి ప్రతి సోమవారం క్రమం తప్పకుండా నిధులు విడుదల చేస్తున్నామన్నారు. వచ్చే ఏప్రిల్ నుంచి రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియను4 ప్రారంభిస్తామని కీలక ప్రకటన చేశారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే నారాయణపురం పేరువంచ (రూ. 2 కోట్లు), నారాయణపురం రామకృష్ణపురం (రూ. 4 కోట్లు), పేరువంచ కుప్పనకుంట్ల (రూ. 7 కోట్లు), కొత్త నారాయణపురం ఎన్ఎస్పీ కెనాల్ లిఫ్ట్ (రూ. 2 కోట్లు) వరకు బీటీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. వంద శాతం ప్రతి పల్లెకు మౌలిక వసతులు కల్పించే వరకు విశ్రమించేది లేదన్నారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే 25 లక్షల మంది రైతన్నలకు రూ. 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేసి అండగా నిలిచామని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు గురుకుల విద్యార్థుల డైట్ చార్జీలను 40 శాతం పెంచి విద్యా రంగానికి పెద్దపీట వేశామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకుబ్, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మిషన్ భగీరథ ఈఈ పుష్పలత, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, తహసీల్దార్ సాంబశివుడు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత



**పినపాక ,మహా:** మండలంలో సర్పంచులు గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యల పరిష్కార దిశగా ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం పాండురం గాపురం, టీ కొత్తగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఈసంభవతి, సుమలత ఆధ్వర్యంలో విధి దీపాలు ఏర్పాటు చేశారు. భూపాలపట్నం గ్రామ పంచాయతీ సర్పంచ్ స్వప్న ఆధ్వర్యంలో గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణ, ప్రధాన రహదారిపై పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే టీ కొత్తగూడెం సర్పంచ్ సుమలత ప్రాథమిక పాఠశాలను పరిశీలించి అక్కడ భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## పనుల జాప్యంపై మంత్రి పొంగులేటి అసహనం



**సత్తుపల్లి(కల్లూరు),మహా:** ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు నత్తనడకన సాగడంపై రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బుధవారం కల్లూరు మండలం పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో గతంలో కంటే విద్యార్థుల సంఖ్య తగ్గడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, అధికారుల పనితీరును ప్రశ్నించారు. ప్రహారీ గోడ సహా పెండింగ్‌లో ఉన్న పనులన్నీ రెండు నెలల్లోగా పూర్తి కావాలని, నిర్లక్ష్యం వహిస్తే కుదరదని స్పష్టం చేశారు.

# చైనా మాంజా అమ్మకాలు నిషేధం

## దుకాణాలు తనిఖీ చేసిన అటవిశాఖ అధికారులు
## వ్యాపారులకు అవగాహన కల్పించిన ఎఫ్ఆర్ఓ ప్రసాద్ రావు







**జూలూరుపాడు, మహా:** మనుషులకు, పక్షులకు ప్రాణహాని కలిగిస్తున్న చైనా మాంజా అమ్మకాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించినట్లు జూలూరుపాడు రేంజ్ అటవీశాఖ అధికారి ప్రసాద్ రావు తెలిపారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన బుధవారం తన సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని దుకాణాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో చైనా మాంజా ఎవరి వద్ద పట్టుబడలేదని తెలిపారు. చైనా మాంజా అమ్మకాలు జరిగినట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిషేధిత చైనా మాంజా అమ్మకం, వినియోగం వలన మనుషులకు, పక్షులకు, జీవరాశులకు కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. కావున మండల ప్రజలు, వ్యాపారులు చైనా మాంజాను నిషేధించి తమకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్ఓ నాసూర్ బి, కిషన్, చరణ్, విజయలక్ష్మి, రేఖ తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలి

**మహా, దుమ్ముగూడెం:** రోడ్డు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి రహదారి నిర్మాణాన్ని వేగవం తం చేయాలని దుమ్ము గూడెం గ్రామపంచాయతీ ఒకటో వార్డు మెంబర్ కెల్లా సంధ్యారాణి అన్నారు. బుధవారం మండలంలోని దుమ్ముగూడెం గ్రామంలో ఒకటో వార్డు లో చేపడుతున్న సిసి రహదారి నిర్మాణాన్ని ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దుమ్ముడం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా స్థానిక ఎమ్మెల్యే ఎంపీ సిఫర్స్ మేరకు చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణాల వల్ల గ్రామాల అంతరగత రహదారులను అభివృద్ధికి దోహదం చేస్తాయని దీని ద్వారా గ్రామాల అభివృద్ధి చేకూరుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి చేయడంలో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరెడి సీతారామారావు మీసాల అప్పాజీ గడ్డం బాలాజీ కెల్లా శేఖర్ లంక రాంప్రసాద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతవసంతాల ముగింపు సభ జీపు జాతరను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా**



**మహా, దుమ్ముగూడెం:** జనవరి 18న ఖమ్మం కేంద్రంగా సిపిఐ పార్టీ శత వసంతల ముగింపు సభ జరుగుతుందని ఈ సభను సందర్భంగా జనవరి 3 నుంచి చర్లలో ప్రారంభించే జీపు జాతరను కామ్రేడ్ సిపిఐ రాష్ట్ర నాయకులు కే నారాయణ చేతులమీదుగా ప్రారంభం అవుతుందని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా తెలిపారు. బుధవారం మండల పరిధిలోని దుమ్ముగూడెం సిపిఐ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు వెంకటేశ్వర్లుతో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఉద్యమాలు త్యాగాలతో ఈ సతవసంతం పుణితంగా మారిందని సిపిఐ నూరేళ్ల వేడుకను ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు భారతదేశం స్వతంత్రానికి కంటే ముందే సిపిఐ పార్టీ ఆవిర్భవించిందని ప్రజా సమస్యల పరిష్కారంలో సిపిఎం పార్టీ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. జనవరి 18 ఖమ్మంలో జరిగే సభలో ఐదు లక్షల మందితో అట్టహాసంగా నిర్వహిస్తున్నామని ప్రపంచ దేశాల నుండి కమ్యూనిస్టు హాజరవుతారని అన్నారు. ముగింపు సభకు భారీ ఎత్తున జనాల సమీకరణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్ సీనియర్ నాయకులు రామిరెడ్డి సుధాకర్ వెంకటేశ్వరరావు రాజు ఎర్రయ్య నాగేశ్వరరావు కోటేష్ నూతనంగా ఎంపికైన సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు

## గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనుల చేపట్టాలి

**నేలకొండపల్లి, మహా:** గ్రామ పంచాయతీ లో అభివృద్ధి పనులు చేపట్టాలని మంగాపురతండా సర్పంచ్ ధీరావత్ అశోక రాణి సూచించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామ సభ ను నిర్వహించారు.. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించాల్సిన అభివృద్ధి పనుల పై చర్చ చేపట్టారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు... గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న అత్యవసర పనులను శర వేగంగా చేపట్టి..పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు ఆలస్యమైనప్పటికీ పనులు ఆపకుండా పూర్తి చేసేందుకు కార్యచరణ ను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. సైడ్ డ్రైయిన్స్ క్లీనింగ్, దోమల నివారణ కు పాగింగ్, వన నర్సరీ ఏర్పాటు, తాగునీటి సరఫరా కు ఇబ్బంది లేకుండా పనులు చేపడతామని అన్నారు. ఈ .గ్రామ సభలో ఉప సర్పంచ్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కష్టపడ్డ ప్రతీ కార్యకర్త కు గుర్తింపు



**నేలకొండపల్లి, మహా:** స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతీ కార్యకర్త కు గుర్తింపు ఉంటుందని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నూతన సర్పంచ్లకు, వార్డు సభ్యులకు జరిగిన ఆత్మీయ సమ్మేళనం లో ఘనంగా సన్మానించారు. అదే విధంగా వివిధ కారణాల వలన ఓడిన అభ్యర్థులను సైతం సన్మానించారు. మీరు ఆధైర్యపడొద్దని సూచించారు. మీకు అండగా శ్రీనన్న ఉన్నాడని గుర్తుంచుకోవాలన్నారు. పార్టీకి నష్టం చేసిన వారికి సరైన సమయంలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కోనాయిగూడెం పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి కి గల కారణాల గురించి అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థి తిగుళ్ల భవాని మరియు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి వెంకటమ్మ, కొత్తపల్లి వీరమ్మ, కొమ్మినేని విజయ్ బాబు, చెరుకుపల్లి రాజేష్, పాకనాటి సంగీత, మండడి నాగశ్రీను, వుల్లోజి ప్రభుదాసు, తోట సురేష్ పాల్గొన్నారు

# శతాధిక వృద్ధురాలి భౌతికాయానికి నివాళ్లు అర్పించిన సర్పంచ్



**కారేపల్లి, మహా:** సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోగల లావుడియా తండ గ్రామంలో శతాధిక వృద్దురాలు భూక్య సామ్ని 106 సంవత్సరాలు బుధవారం తెల్లవారుజామున మృతి చెందడంతో ఆ విషయాన్ని తెలుసుకున్న భాగ్యనగర్ తండా సర్పంచ్ హిరాలాల్ వారి భౌతికాయాన్ని సందర్శించి పూలమాలతో ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే ఎన్నికల సమయంలో నిరుపేద కుటుంబాలకు వారి కష్టాల్లో అండగా ఉంటానని ఇచ్చిన మాట ప్రకారం వారి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గుగులోత్ భిక్కులాల్, వార్డ్ సభ్యులు గాంధీ, అంకు, మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, లావుడ్యా భద్రు, కృష్ణ, నర్సన్, బాల, తారాచంద్, దిలీప్ నాయక్ జర్నలిస్ట్ కళ్యాణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో టీచర్ల దే కీలక పాత్ర

## సీఎం పీఆర్వో దూదిపాళ్ళ విజయ్





**కారేపల్లి, మహా:** ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీఆర్వో దూదిపాళ్ళ విజయ్ కుమార్ అన్నారు. కారేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో సైన్స్ టీచర్ గా చేసి ఉద్యోగ విరమణ చేసిన భీమవరపు కమల పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎం పీఆర్వో దూదిపాళ్ళ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. కొత్త కమలాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక విద్యను అందించిన కమల టీచర్ నాతోపాటు నా గ్రామంలో ఎంతోమంది ఉన్నత స్థితికి చేరడానికి దోహదపడ్డారని కొనియాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానాన్ని నైపుణ్యాలను నేర్పించి వారిని సరైన మార్గంలో నడిపించే మార్గదర్శకులని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కు సరైన దిశా నిర్దేశం చేస్తూ ఎందరినో తీర్చిదిద్ది వారి జీవితాల్లో వెలుగులు నింపగల శక్తి వంతులు ఉపాధ్యాయులే నని అన్నారు. అనంతరం కమల శ్రీనివాసరావు దంపతులను శాలువాతో సన్మానించారు. ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, బంధువులు, విద్యార్థులు కమల శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సర్పంచ్ మేదరి వీరప్రతాప్, సింగరేణి కాలరీస్ డీజీఎం హరి ప్రసాద్, హైస్కూల్ హెడ్మాస్టర్ శ్యామ్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, రిటైర్డ్ ఎంఈఓ లు నున్న అప్పారావు, యేసుదాసు, రిటైర్డ్ ఉపాధ్యాయులు గాలి రంగారావు, ఎండీ బాబు, చెవుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఐలు క్యాలెండర్ ఆవిష్కరణ




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర వాల్ కేలండర్ ను బుధవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ ఆవిష్కరించారు. గత నాలుగు సంవత్సరాలనుండి ఐలు కోర్టు కేలండర్ తీసుకురావటం అభినందనీయమని అయన అన్నారు. కేలండర్ ఆవిష్కరణ అనంతరం ఐలు ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జడ్జి కేక్ కటింగ్ చేశారు.

# విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రిని అందించాలి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** తనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే అధికారులు ఇతరులు బొకేలు శాలువాలు తీసుకురాకుండా విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రిని అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలందరికీ కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రానున్న నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం ఆనందం శాంతి సమృద్ధి తీసుకురావాలని పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా సాగాలని ఆకాంక్షించారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తనను కలెక్టర్ కార్యాలయానికి కలిసేందుకు వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు బొకేలు పుష్పగుచ్చాలు శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు, శాలువాలు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమేనని అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, తదితర అవసరమైన సామగ్రిని అందించాలని ఆయన సూచించారు. ఈ విధంగా అందించే సామగ్రి పేద విద్యార్థుల చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందని సేకరించిన విద్యా సామగ్రిని త్వరలో అర్హులైన విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# జిల్లా స్థాయి క్రీడల్లో రాణించిన రేగుబల్లి- 1 పాఠశాల విద్యార్థులు

**మహా,దుమ్ముగూడెం:** ప్రధానమంత్రి రైజింగ్ స్కూల్స్ పాఠశాలల జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో దుమ్ముగూడెం మండలం రేగుబల్లి 1 ఆశ్రమ పాఠశాల విద్యార్థునిలు క్రీడ పోటీల్లో రాణించారు. మంగళవారం పాల్వంచ పట్టణంలో నిర్వహించిన ప్రధానమంత్రి రైజింగ్ పాఠశాలల జిల్లా స్థాయి పోటీలలో రేగుబల్లి కు చెందిన విద్యార్థులు పాల్గొని వాలీబాల్, కోకో, 100 మీటర్ల పరుగుల పందెంలో ప్రథమ స్థానం, కబడ్డీ,లాంగ్ జంప్ లో ద్వితీయ స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ చేతులమీదుగా అవార్డును అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సావిత్రి, పిడిఎం వెంకటేశ్వర్లు, పిఈటి పార్వతి,ఉపాధ్యాయులు గెలుపొందిన విద్యార్థులను అభినందనలు తెలిపారు.





# కష్టం కష్ట పడ్డ ప్రతీ కార్యకర్తకు గుర్తింపు

**నేలకొండపల్లి, మహా:** స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతీ కార్యకర్త కు గుర్తింపు ఉంటుందని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కోన్నారు. నూతన సర్పంచ్లకు, వార్డు సభ్యులకు జరిగిన ఆత్మీయ సమ్మేళనం లో ఘనంగా సన్మానించారు. అదే విధంగా వివిధ కారణాల వలన ఓడిన అభ్యర్థులను సైతం సన్మానించారు. మీరు అధైర్యపడొద్దని సూచించారు. మీకు అండగా శ్రీనన్న ఉన్నాడని గుర్తుంచుకోవాలన్నారు. పార్టీకి నష్టం చేసిన వారికి సరైన సమయంలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు, ధీరావత్ రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

# టెట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్


**కొత్తగూడెం ప్రతినిధి, మహా:** టెట్ పరీక్షలు అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలకమైన పరీక్షలు కావడంతో ఎలాంటి లోపాలకు తావు లేకుండా పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో టెట్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యచందన సంబంధిత శాఖల అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 4, 5, 6, 8, 9, 11, 19, 20 తేదీలలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి 11.30 గంటల వరకు, అలాగే మధ్యాహ్నాం 2 గంటల నుండి 4.30 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయని చెప్పారు. జిల్లాలో టెట్ పరీక్షలకు మొత్తం 1017 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని కలెక్టర్ వెల్లడించారు.టెట్ పరీక్షల నిర్వహణ నిమిత్తం జిల్లా వ్యాప్తంగా రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సుజాతనగర్ మండలం అబ్దుల్ కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్, పాల్వంచ మండలం అనుబోస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు.పరీక్షల పర్యవేక్షణ కోసం ముగ్గురు అబ్జర్వర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు నిరంతర పర్యవేక్షణ చేపట్టే విధంగా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షలు పూర్తిగా ఆన్లైన్ విధానంలో నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని కంప్యూటర్లు, నెట్‌వర్క్ కనెక్టివిటీ సక్రమంగా పనిచేసేలా ముందుగానే పరిశీలించాలని సాంకేతిక లోపాలు తలెత్తకుండా



ఐటీ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. జనవరి 3వ తేదీన మాక్ టెస్ట్‌ను అబ్జర్వర్ల పర్యవేక్షణలో నిర్వహించి అన్ని కంప్యూటర్లు సరిగా పనిచేస్తున్నాయా లేదా ధృవీకరించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరినీ నిశితంగా పరిశీలించిన అనంతరమే అనుమతించాలని తెలిపారు. అభ్యర్థులు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలని గుర్తింపు కార్డు పరిశీలించిన తరువాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు.అభ్యర్థులకు పరీక్షా హాల్ వివరాలు సులభంగా తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, శౌచాలయాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. దివ్యాంగ అభ్యర్థులకు అవసరమైన సహాయకులను నియమించాలని సూచించారు. పరీక్షల సమయంలో మెడికల్ క్యాంపులు సిద్ధం చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, అనుబోస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్, అబ్దుల్ కలాం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దయాకర్ రావు, అబ్జర్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షుడిగా తీగల క్రాంతి కుమార్

**.సత్తుపల్లి, మహా**: సింగరేణి సంస్థలో నూతనంగా ఏర్పడిన సత్తుపల్లి ఏరియాకు ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడిగా తీగల క్రాంతి కుమార్‌ను నియమిస్తూ ఐఎన్టీయూసీ ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు



మట్టా దయానంద్‌లకు సన్నిహితుడిగా ఉన్న తీగల క్రాంతి కుమార్ యూనియన్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ కార్మికుల మన్ననలు పొందారు. యూనియన్ బలోపేతానికి చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఐఎన్టీయూసీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నియామకంపై సత్తుపల్లి సింగరేణి కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి పనిచేసే నాయకులను గుర్తించి పదవులు కేటాయించడం పట్ల ఐఎన్టీయూసీ అధినాయకత్వంపై వారు అభినందనలు తెలిపారు.




# గొడవలు చేస్తే, ప్రజలకు ఇబ్బందులు కలుగచేస్తే అంతే సంగతులు..!

**నేలకొండపల్లి, మహా:** నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడంలో యువత బరీతెగింపు చేష్టలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, చిల్లర చేతులు చేస్తే తాట తీస్తామని నెలకొండపల్లి ఎస్సై పి సంతోష్ హెచ్చరించారు. న్యూ ఇయర్ వేడుకల కోసం రోడ్లపై డ్యాన్సులు చేయడం, మద్యం సేవించి న్యూసెన్స్ చేయడం వంటి చిల్లర వ్యవహారాలు చేయడం తగదన్నారు. డిసెంబర్ 31న రాత్రి కీలకమైన చోట్ల పికెట్లు ఏర్పాటు చేసి పెట్రోలింగ్ నిర్వహిస్తూ నిఘా పెడతామని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీధుల్లో



కేకులు కట్ చేయడం, డీజేలు పెట్టి హంగామా చేయరాదన్నారు. సైలెన్సర్ తీసి డ్రైవింగ్ చేసిన.. రాష్ డ్రైవింగ్ చేసిన ఆ బైక్లను సీజ్ చేస్తామన్నారు. అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత రోడ్లపై తిరగకూడదని, ఎవరైనా పోలీస్ ఆంక్షలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. సౌండ్ పొల్యూషన్ ఏ విధంగా ఉన్న చర్యలు చేపడతామని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# పిల్లలకు చదువు కొరకు సహకరిస్తే వారు రాణిస్తారు: సర్పంచ్ కంగల నాగయ్య

**మహా, దుమ్ముగూడెం:** గిరిజన పిల్లలకు చదువు కొరకు సహకరిస్తే వారు విద్యలు రాణించగలుగుతారని సర్పంచ్ కంగల నాగయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని బొజ్జిగుప్ప ఎంపీపీ ఎస్ పాఠశాల నందు ఏపీకార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు షూస్, సాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో




పాల్గొన్న సర్పంచ్, సెక్రటరీ స్రవంతి, పాఠశాల హెచ్ఎం, సంస్థ ప్రతినిధులు పాల్గొని మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని విద్యార్థులు చదువుతూ పాటు క్రీడల్లో రాణించాలని విద్యార్థుల కొరకు సహాయం కొరకు ముందుకు వచ్చిన సంస్థను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శివ పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రామమ్మ టీచర్ వసంతరావు సంస్థ ప్రతినిధులు మల్లయ్య కిరణ్ సావిత్రి చిన్నబాబు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల

**భద్రాద్రి బ్యూరో, మహా:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో రైతులకు మహర్దశ పట్టేలా ప్రజా ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలు విజయవంతం కావాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు.



Follow: @ANNTELUGU
1-1-2026
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# వన సంరక్షణ సమితితో అటవీ సంరక్షణ

**సత్తుపల్లి(కల్లూరు)మహా :** వన సంరక్షణ సమితి తో అటవీ సంరక్షణ, అభివృద్ధికి అటవీ శాఖ కు చక్కటి సహకారం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో నిర్మించిన వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ వన సంరక్షణ సమితిని ప్రోత్సహిస్తే, అడవికి మంచి జరుగుతుందని అన్నారు. కనకగిరి, పులిగుండాల తదితర అటవీ ప్రాంతాల్లో 4 నుండి 5 వన సంరక్షణ సమితులు క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు ఆయన అన్నారు. ఇందులో నుండి గుర్తించిన ఒక సమితిని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని వారిని ఆర్థికంగా ప్రోత్సహించడానికి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విదేశాలకు విహారాలకు కోట్లు పెట్టి వెళతారని, మన చుట్టూ విహారానికి అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయని అన్నారు. జిల్లాలో పులిగుండాల, కనకగిరి హిల్స్ సుమారు 35 వేల ఎకరాలకు ఒకే బిట్ గా అటవీ ప్రాంతం విస్తరించివుందని తెలిపారు. ఈ ప్రాంతం ఎంతో బాగుందని, విదేశాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాల రేంజ్ లో వీటిని తీర్చిదిద్దే అవకాశం ఉందని అన్నారు. అడవులను రక్షించుకుంటూ, వన్యప్రాణులను కాపాడుకుంటూ, వినోదానికి, గిరిజనులకు ఉపయోగ పడి, లబ్ది కలిగే విధంగా ప్రోత్సహిస్తూ ప్రణాళిక చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి కార్యాచరణకు కావాల్సిన నిధులు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అటవీ పరిరక్షణ చాలా అవసరమని, అటవీ పరిరక్షణలో పౌరులుగా మన అందరిపై బాధ్యత ఉందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 13 లక్షల వ్యయంతో వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని నిర్మించి, ప్రారంభించుకున్నామన్నారు. 35 వేల ఎకరాల అటవీ ప్రాంతాన్ని కబ్జా, ఆక్రమణ నుండి కాపాడడంలో వన సంరక్షణ సమితి పాత్ర కీలకంగా ఉందన్నారు. వన సంరక్షణ సమితి ఆర్థికాభివృద్ధి కి జిల్లా యంత్రాంగం నుండి అన్ని విధాలా సహకారం ఇస్తామన్నారు. కనకగిరి, పులిగుండాల, నీలగిరి పార్క్ లలో వారాంతం గడిపేలా అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు.సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, అడవులు, చెట్లు లేకపోతే మానవ మనుగడ లేదన్నారు. పర్యావరణ పరిరక్షణకు అడవులు ఎంతో అవసరమన్నారు. చెట్ల పెంపకం, వన సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పులిగుండాల, కనకగిరి హిల్స్ ప్రాంతాలను ప్రోత్సహించి అభివృద్ధి చేస్తే, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు ఆదాయంతో పాటు ఉపాధి లభిస్తుందని తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలి



**బూర్గంపాడు మహా:** భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండలం, 2026 నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్లపై హంగామా సృష్టిస్తూ, అతిగా హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని బూర్గంపాడు ఎస్సై మేడ ప్రసాద్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కొత్త సంవత్సరాన్ని స్వాగతించడం ఓ వేడుకగా ఉండాలని, వేధింపులకు హింసకు కారణం కారాదని తెలిపారు.శాంతి భద్రతలు కాపాడడంలో రాజీ ఉండదన్నారు. మత్తులో రోడ్లపై వేగంగా, ఇష్టారాజ్యాంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదన్నారు. పోలీసులు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అప్రమత్తమై పక్కా కార్యాచరణతో రంగంలోనికి దిగనున్నరని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైనా అతిక్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# భద్రగిరి అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

* జూలై 23 2027 నుండి ప్రారంభం కానున్న పుష్కర ఏర్పాట్లపై సమీక్ష
* భద్రాచలం రామాలయం మాడ వీధుల విస్తరణ ఆగమ శాస్త్రం ప్రకారం జరగాలి
* దశల వారీగా మూడు ఏళ్ళలో విస్తరణ పనులు పూర్తి చేయాలి
* సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన
* కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లు
* దేవాదాయ శాఖ కమీషనర్ కు మంత్రి తుమ్మల దిశానిర్దేశం

**భద్రాద్రి బ్యూరో, మహా:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. ఈ ఏడాది మార్చిలో జరిగే శ్రీరామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం దేవాదాయ శాఖ కమీషనర్ హరీష్ తో ఆలయ విస్తరణ పనులపై మంత్రి తుమ్మల చర్చించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు ముఖ్యమంత్రి ఆదేశాలతో రూ.34 కోట్లు విడుదల చేయడంతో భూ సేకరణ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఆలయం విస్తరణ పనులు కోసం భూ సేకరణ పూర్తవడంతో ఆలయం మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార నిర్మాణాలు చేపట్టాలని, ఆగమ శాస్త్రం ప్రకారం ఆర్కిటెక్ట్ ఇచ్చిన డిజైన్లు(మాస్టర్ ప్లాన్) ముఖ్య మంత్రి ఆమోదంతో ఫైనల్ చేసి పనులు మొదలు పెట్టాలని మంత్రి తుమ్మల సూచించారు. దీంతో దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయని పేర్కొన్నారు.భద్రాచలం రామాలయం మాడ వీధుల విస్తరణ పనులు ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మాణం చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు. దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయం 1664లో భక్త రామదాసు నిర్మాణం చేశారని తెలిపారు. పెరుగుతున్న భక్తుల సౌకర్యం కోసం ఆలయం విస్తరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రామాలయం మాడ వీధుల విస్తరణ పనులు దశల వారీగా మూడు ఏళ్ళలో పూర్తి చేయాలని దేవాదాయ శాఖ కమీషనర్ హరీష్ కు మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.

### భద్రాద్రి అభివృద్ధికి అడుగులు...

భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన



భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూ సేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

### నమూనాలు సిద్ధం...

శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించేలా మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి.

## గోదావరి పుష్కరాలు కుంభ మేళా మాదిరి ఏర్పాట్లు..

వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ కమీషనర్ తో చర్చించారు. పుష్కర ఏర్పాట్లపై అన్నీ శాఖలతో సన్నాహక సమావేశం నిర్వహించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. కుంభమేళా తరహాలో భద్రాచలం లో పుష్కరాల ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయం దర్శనానికి గోదావరి నదిలో పుష్కర స్నానానికి లక్షలాది మంది భక్తులు వస్తారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్నానాల ఘాట్లు ఏర్పాటు చేయాలని వసతి కేంద్రాలు, మెడికల్ క్యాంప్ లు శానిటేషన్, తాగునీరు, రవాణా సౌకర్యాలు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని పుష్కరాల ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు. 2003 లో 2015లో గోదావరి పుష్కరాలు సమయంలో మంత్రిగా ఉన్న తుమ్మల అప్పటి అనుభవాలను గుర్తు చేసారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ముందస్తు ప్రణాళికలపై ఎండోమెంట్ కమీషనర్కు మంత్రి తుమ్మల తన అనుభవాలు వివరించారు.